
# నవభూమి



## నల్లగొండ

అనుబంధం

08 మార్చి ,2025 శనివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# గోవర్ధనగిరిధారిగా ఏకశిఖరవాసుడు



**యాదగిరిగుట్ట–నవభూమి :** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా కొనసాగుతున్నాయి. లోక కల్యాణం కోసం చేపట్టిన ఉత్సవాల్లో ఆరో రోజైన గురువారం యాదగిరీశు డిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణే ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు.భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. ఉత్సవాలను ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాందూరి వెంకటాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్భల భాస్కరశర్మ, ఏఈవోలు ప్రతాప నవీనకుమార్‌శర్మ, జూశెట్టి క్రిష్ణ, గజ్వేల్లి రమేషబాబు, రఘు, పర్యవేక్షకులు నాగుల మహేషగౌడ్, దీరావత రామరావునాయక్, రాజనబాబు, వాసం వెంకటేశ్వర్లు, దాసోజు నరేష్, రాకేషరెడ్డి, ముద్దసాని నరేష్, వేముల వెంకటేశ, ఉద్యోగ, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సింహ వాహనంలో నారసింహుడు,దుష్ట శిక్షణ..శిష్ఠ రక్షణకు నారసింహుడిగా అవతరించిన స్వామివారు రాత్రి మృగరాజు సింహవాహనంపై భక్త జనుల పూజలు అందుకున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో రాత్రి వేళ దివ్యవాహన సేవలు అందుకోవడం ఆలయ సంప్రదాయం. పట్టువస్త్రాలు, ముత్యాల, బంగారు ఆభరణాలు, వజ్రవైఢూర్యాలతో తేజోరూపుడు నార సిం హుడు అడవికే రాజైన సింహ వాహనంపై అధిష్ఠించి భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజామునే స్వయం భువులను కొలుస్తూ నిత్యారాధనలు, ఆలయ మం డపంలో దివ్య ప్రబంధ పారాయణాలు, మూలమంత్ర, మూర్తిమంత్ర జపాలు, క్షేత్ర మహాత్యం పఠనాలను రుత్వికులు, అర్చకులు చేపట్టారు. యాగశాలలో పంచసూక్తాలు, మూల మంత్రాలతో హెూమ పూజలు జరిపారు. అలంకార సేవకు దేవస్థాన కల్యాణ మండపంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుత్వికుల పారాయణాలు, మంగళవాయిద్యాల మధ్యన తిరువీధుల్లో ఊరేగారు. స్థానిక శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రభాతభేరి సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణాలు జరిపారు.సీఎం సిబ్బంది వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీఎం భద్రత సిబ్బంది ఆలయాన్ని సందర్శించారు. హైదరాబాద్ మొయినాబాద్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న సిబ్బంది క్షేత్రాన్ని సందర్శించారు.నేటి నుంచి విశేష ఘట్టాలు మూడు రోజుల పాటు ప్రధాన ఘట్టాలు ఏటా 11 రోజుల పాటు నిర్విఘ్నంగా సాగే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో విశేష ఘట్టాలైన ఎదుర్కోళ్ల ఉత్సవం(శుక్రవారం), తిరుకళ్యాణమహెూత్సవం(శనివారం), దివ్యవిమాన రథోత్సవం(ఆదివారం) వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మూడు రోజుల పాటు కొండకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. ఇందుకోసం ఆలయ అధికారులు తాగునీరు, ప్రసాదాలు, ఉత్సవాల వేళ రెండు వేల మంది భక్తులకు అన్నదాన సదుపాయాలు కల్పనకు సర్వం సిద్ధం చేశారు. విశేష ఘట్టాలకు సీఎం ఏ రేవంతరెడ్డి ఉత్సవాలకు హాజరుకావొచ్చని సంకేతాలు ఉండగా దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ వస్తున్నట్లు సమాచారం. వార్షిక బ్రహ్మోత్సవాలకు ప్రముఖులు వస్తున్నందున మూడు రోజుల పాటు 300మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు యాదగిరిగుట్ట ఏసీపీ రమేషకుమార్ తెలిపారు.

ఆకట్టుకున్న సంగీత సభలు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధార్మిక, సాహిత్య, సంగీత సభలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ శాస్త్రీయ సంగీత, తితిదే ఆస్థాన విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు గురువారం యాదగిరికొండపై ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు భక్తులను అలరించాయి. ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు ఏ.కే. శ్రీనివాసాచార్యులు (హైదరాబాద్) భగవత భక్తులు, రక్షించిన విధానంపై ఉపన్యాసం, 10 నుంచి 11.30 గంటల వరకు ముదపాక బాలసుం దరం(తాడేపల్లిగూ డెం) విరాటపర్వం హరికథ గానం, 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు స్వరణ డాన్స(హైదరాబాద్) అకాడమీ బృందం భరతనాట్యం, 12.15 నుంచి ఒంటి గంట వరకు వింజమూరి లక్ష్మీ బృందం(మహతి ఆర్ట్స్, హైదరాబాద్), దుర్గాబాయ్ దేశముఖ్(హైదరాబాద్) ఫైన ఆర్ట్స్ బృందం భక్తిసంగీతం కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.



## ఘనంగా స్వామివారికి క్షీరాభిషేకం



### ఎండిపోయిన పంటలను చూస్తే ఏడుపొస్తోంది..

# గొంగిడి మహేందర్ రెడ్డి ఆవేదన



**యాదగిరిగుట్ట–నవభూమి :** కోతకు వచ్చిన పంటలు నీరు అందక,లో వోల్టేజ్ తో మోటార్లు సరిగా నడవక పూర్తిగా ఎండిపోయిన పంటలను చూస్తుంటే ఏడుపొస్తుందని మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని మాసాపేట గ్రామానికి చెందిన యువ రైతు ఎమ్మ శ్రీకాంత్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా యువ రైతును వివరాలు అడిగి తెలుసుకున్నారు. తన భార్య మెడలోని బంగారాన్ని కుదవబెట్టి నాలుగెకరాల్లో పంట వేస్తే పూర్తిగా ఎండిపోయిందని యువ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అతనికి గొంగిడి మహేందర్ రెడ్డి ధైర్యం చెప్పారు. అధైర్యపడొద్దని.. బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. రాబోయేది కేసీఆర్ పాలనే అని ధీమా వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి అసమర్థతతో కాళేశ్వరం జలాలు సకాలంలో అందించకపోవడం రైతులకు దుస్థితి నెలకొందని గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం జలాలు విడుదల చేస్తే మాజీ సీఎం కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతోనే రైతులను అరిగోస పట్టిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని రైతాంగమంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలోనే తెలంగాణలో వ్యవసాయం ఒక స్వర్ణయుగంలా ఉందని పేర్కొన్నారు. తానే నీళ్లు తీసుకొచ్చామని.. తన పేరు నీళ్ల ఐలయ్య అని స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. నీళ్ల ఐలయ్య కాదని.. కరవు తెచ్చిన ఐలయ్య అని ఎద్దేవా చేశారు.ఎమ్మెల్యే ఐలయ్యకు చిత్తశుద్ధి ఉంటే గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం ఇవ్వాలని గొంగిడి మహేందర్ రెడ్డి సూచించారు. త్వరలోనే ఎండిపోయిన పంటలపై రైతులకు బాసటగా నిలిచేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు పర్యటించి రైతులకు అండగా నిలుస్తామన్నారు. రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా నాయకులు హరీశ్ రావు, కేటీఆర్ చిత్తమవుతున్నారని తెలిపారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం నిలువలేదని వ్యాఖ్యానించారు.



## కల్మలచెరువు గ్రామంలో ఘనంగా ఉచిత కంటి వైద్య శిబిరం

### కీ.,శే.,కుక్కునూరు శంకరయ్య - జానకమ్మ జ్ఞాపకార్థం








**గరిడేపల్లి-నవభూమి** :సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ వారిచే, కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో... ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహించబడినది.ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు దాదాపు 120 మందిని పరీక్షించి, అవసరమైన కంటి అద్దాలు అందజేసి, కంటి ఆపరేషన్ కొరకు 30 మందిని సూర్యాపేట లయన్స్ క్లబ్ వారి వెహికల్ లో తీసుకెళ్లినారు. ఈ కార్యక్రమంలో..లి లయన్స్ క్లబ్ వైద్య సిబ్బంది మరియు కల్మలచెరువు మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు జమ్ము మగత నాయక్, సైదిరెడ్డి మరియు గ్రామస్తులు కుక్కునూరు గోవర్ధన్, బచ్చలకూరి నాగశేఖర్, బచ్చలకూరి శ్రీను, అనంత కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిపల్లి,కీత వారిగూడెం గ్రామాలను మండలం కేంద్రాలుగా ఏర్పాటు చేయాలి

### పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు




**గరిడేపల్లి-నవభూమి** :గరిడేపల్లి మండలంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కీతవారిగూడెం -గడ్డిపల్లి గ్రామాలను కూడా మండల కేంద్రాలుగా ఏర్పాటు చేసి ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం తోడ్పాటును అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గరిడేపల్లి మండలం లోని గానుగబండ గ్రామం లో జరిగిన సిపిఐ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు పరిపాలన ఇంకా అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యం తో కొత్తగా మండలాలను, రెవిన్యూ డివిజన్లు ఏర్పాటు చేస్తున్నారని, అన్ని హంగులు, అర్హతలు ఉన్నటువంటి కీతవారిగూడెం - గడ్డిపల్లి గ్రామాలను మండలాలు గా ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్దేశ్యం అయిన పరిపాలనను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుక రావచ్చునని ఆయన అన్నారు.ఇప్పటికే కీతవారిగూడెం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు మండల సాధనకు పోరాటం చేస్తున్నారని, వారి పోరాటం న్యాయమైనదని, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం దానిని మండల కేంద్రం చేయాలని, పారిశ్రామికంగా, విద్యా పరంగా, వ్యవసాయికంగా అభివృద్ధి చెందుతున్న గడ్డిపల్లి గ్రామాన్ని కూడా, పెన్ పహాడ్ మండలం లోని కొన్ని గ్రామాలను కలిపి మండల కేంద్రం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, అంబటి వెంకటరెడ్డి, తాళ్ల తిరపయ్య,గోధుమల వెంకటేశ్వర్లు, ఈశ్వరాచారీ, అచ్చయ్య,పోకల ఆంజనేయులు, పోకల నర్సింహారావు, షైక్ పీర్ సాహెబ్, నబిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధరల చట్టం చేయాలి

- స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు చేయాలి
- కొప్పోజు సూర్యనారాయణ ఏఐకే ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు



**నేరేడుచర్ల-నవభూమి** : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేరేడుచర్ల మండల మహాసభ బోడలదిన గ్రామంలో కత్తి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శు క్రవారంనాడు జరిగింది.ఈ మహా సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ మాట్లాడుతూ కనీసం మద్దతు ధరల చట్టాన్ని చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నాలుగు ఏళ్లుగా రైతులు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఉద్యమిస్తుంటే, సమస్యలు పరిష్కరించే బదులు మోడీ ప్రభుత్వం రైతాంగని దొంగ దెబ్బ తీస్తున్నారు. గతంలో వెనక్కి తీసుకున్న నల్ల మూడు చట్టాల కన్నా ప్రమాదకరమైన ముసాయిదాను జాతీయ విధాన చట్రం ను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ జాతీయ విధానం వల్ల కార్పోరేట్ శక్తులకు ఈ మార్కెట్ విధానం అనుకూలంగా మారుతుందని దీనివలన రైతాంగం నష్టపోయే పరిస్థితి ఉందని. ఈ జాతీయ మార్కెట్ విధానాన్ని రైతాంగం మొత్తం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని వారు పిలిపించారు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, యాసంగి పంటకు ఇచ్చే రైతు భరోసాని రైతుల ఖాతాల్లో జమ చేయాలని, సన్నధాన్యానికి ఇచ్చే బోనస్ను 500 రూపాయలను రైతుల అకౌంట్లో జమ కాలేదని తక్షణ మే జమ చేయాలని వారు కోరారు. ఈనెల 15న హుజూర్నగర్ లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభ జరుగుతున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు, మండల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కాటికోలవెంకన్న, రైతు సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పన రా రెడ్డి, యల్లబోయిన వెంకన్న, దామరచర్ల సైదులు, సిరసనగండ్ల శ్రీను పాల్గొన్నారు.

# మస్జిద్ కమిటీ గురించి అన్ని అబద్ధాలు చెప్పిన మహమూద్



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 7:-** గురువారం చేసిన విలేఖరుల సమావేశంలో ఎండి. మహమూద్ ఆలీ మస్జిద్ సరాయే మీరాలం గురించి అన్ని అబద్ధాలు చెప్పారని మస్జిద్ ముసల్లియాన్ (నమాజ్ కు వచ్చే వారు) షేక్ అబ్దుల్లా, ఎం.ఎ.నాహిద్, ఎం.ఎ.సమీఖాద్రీ , ఖాజా హామీదుద్దిన్, ఎండి.అస్లాంలు ఆరోపించారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ గురువారం మహమూద్ విలేఖరుల సమావేశంలో పూర్తిగా అబద్ధాలు చెప్పారని వారన్నారు. సరాయే మీరాలం మస్జిద్ కమిటీ ఎండి. మహమూద్ ఆలీ అధ్యక్షతన కార్యవర్గాన్ని నవంబర్ 16, 2021లో రాష్ట్ర వక్ఫ్ బోర్డు మూడేళ్ల కాలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందనిమూడేళ్ళ పదవీ కాలం నవంబర్ 16, 2024లో ముగిసిందన్నారు. కమిటీ గడువు పొడిగించ లేదన్నారు. సుమారు 33 సంవత్సరాల క్రితం వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో ముసల్లియాన్ మస్జిద్ తో ఎన్నిక ద్వారా ఎన్నికైన మహమూద్ ఆలి ప్రతి మూడు సంవత్సరాలకుఎన్నిక నిర్వహించకుండా వక్ఫ్ బోర్డు నుండి ప్రతీ సారి పదవీ కాలాన్ని పొడిగించుకుంటూ 33 సంవత్సరాల నుండి తన గుత్తాదిపత్యాన్ని, ఏక చాత్రాధిపత్యాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఆయన పదవీ కాలం ముగిసిన వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను చట్టబద్ధంగా విన్నవించుకున్నామని రాజకీయం లేనే లేదన్నారు. కమిటీ గడువు ముగిసిన తర్వాతనే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎన్నికలు పెట్టాలని బోర్డుకు సిఫార్సు లేఖ ఇచ్చారన్నారు. కమిటీ ఎమ్మెల్యే రద్దు చేయించారని ఆరోపణ నిరాధారమన్నారు. ఈ విషయంలో అందరికి అపోహలు మహమూద్ ఆలీ కల్పించారన్నారు. వక్ఫ్ బోర్డు కాంప్లెక్స్ కోర్టు ఆదేశాలు రాకముందు, వచ్చిన తర్వాత అద్దెలు వసూలు చేసి వక్ఫ్ బోర్డుకు చెల్లించకుండా తన వద్దనే లక్షలు ఉంచుకున్న ఘనత ఆయనదన్నారు. కాంప్లెక్స్ లో మహమూద్ ఆలీ నివాసముంటూ, నర్సింగ్ కాలేజీ నిర్వహిస్తూ లక్షలు అద్దె చెల్లించని ఘనత ఆయనదన్నారు. వక్ఫ్ బోర్డుకు, ప్రజలకు లెక్కలు చూపని ఘనత ఆయనదన్నారు. ఆయనపై ఆరోపణలు చేసే వారు బాకీ ఉన్నారని ఆయన ఎంత బాకీ లెక్కలు తేల్చాలన్నారు. ప్రజల్లో అపోహలు సృష్టించడం, చనిపోయిన వారిని కూడ వక్ఫ్ బోర్డును బురిడీ కొట్టించి మస్జిద్ కమిటీలో కార్యదర్శిగా నియమింప చేసిన ఘనత ఆయనదన్నారు. మస్జిద్ కమిటీ కేసును హై కోర్టు ఈ నెల 25కు వాయిదా వేయగా తనకే కోర్టు ఉత్తర్వులు అనుకూలంగా వచ్చాయని చెప్పుకునే ఘనత ఆయనదన్నారు. ఆరోపణలు చేసే వారు భక్షకులైతే ఆస్తులు, సొమ్ము కాపాడే వారు బోర్డుకు, ప్రజలకు లెక్కలు ఎందుకు చూపరాన్నారు. మస్జిద్ లో కనీస సౌకర్యాలు మెరుగు పరచ లేదు, బాగోగులు పట్టించుకోలేదన్నారు. మిర్యాలగూడ పట్టణంలో 30 మస్జిద్ లున్నా సరాయే మీరాలం ఒక్కటే వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో ఉంది కమిటీ కాలం ముగిసినందున 15 ఫిబ్రవరి 2025న వక్ఫ్ బోర్డు అధికారులు అధీనంలోకి తీసుకుని బాధ్యతలు చేపట్టారన్నారు. అదేవిధంగా మస్జిద్ బోరు మోటార్ చెడి పోతే వక్ఫ్ ఇన్స్పెక్టర్ చే కొత్త మోటార్ బిగించడం జరిగిందన్నారు. మరీ సేవ చేస్తున్న వారు ఎక్కడ దాక్కున్నారన్నారు. మసీదులోని వస్తు, సామాగ్రి జాబితా రాసుకుని, సిసి కెమెరాలు తొలగించి వక్ఫ్ బోర్డు అధికారులు తీసుకెళ్లారన్నారు. సీసీ కెమెరాల ధ్వంసం చేశారన్నది పచ్చి అబద్ధమన్నారు. ముగిసిన కమిటీని ఎందుకు కొనసాగించాలి, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నామన్నారు. అంతే ఎవరు గెలిస్తే వారే అన్నారు. సమావేశంలో ఎండి.ముజీబ్, ఎండీ.అరిఫ్, ఎండీ.ఆసిఫ్, హంజా ఖాద్రీ, ఎం.ఎ. మోయిజ్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులు

# పరిశీలించిన పెన్‌పహాడ్ ఆర్డీవో

**పెన్‌పహాడ్-నవభూమి** : వెనుకబడిన దుబ్బ తండాను ఇందిరమ్మ మోడల్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని ఆర్డీవో వేణుమాధవ రావు తెలిపారు. పెన్‌పహాడ్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ తర్వాత తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. మోడల్ విలేజ్‌గా తీసుకున్న దుబ్బ తండాను సందర్శించి సిబ్బందితో మాట్లాడారు.దుబ్బ తండాకు 19 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా.. ఇప్పటి వరకు పనులు పురోగతిలో ముగ్గులు పోయడానికే పరిమితం కావడం, నిర్మాణంలో జాప్యం కావడానికి గల కారణాలపై ఎంపీడీవో వెంకటేశ్వరరావుపై ఆర్డీవో మండిపడ్డారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, మధ్యాహ్న భోజన రిజిసర్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. త్వరలో జరగబోతున్న పదో తరగతి పరీక్షల కు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, అందుకు విద్యార్థులకు అదనపు క్లాసులు అందించాలని, ఉత్తమ రిజల్ట్ సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. వారి వెంట తహశీల్దార్ లాలునాయక్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎమ్మార్వో రంజిత్ రెడ్డి, ఏఆర్ఐ అజిజ, ఏపీవో రవి తదితరులు ఉన్నారు.

## విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి : ప్రధానోపాధ్యాయులు కేతావత్ రవి నాయక్



**గరిడేపల్లి-నవభూమి** :విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యాన్ని విద్యార్థి దశలోనే ఏర్పరుచుకోవాలని గరిడేపల్లి మండల గుండాలమిట్ట ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెతావత్ రవినాయక్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.కె షరీఫ్, సురేష్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలి

### గరిడేపల్లి మండల ఎంపీడీవోకి వినతి పత్రం అందజేసిన గ్రామపంచాయతీ సిబ్బంది

### షేక్ యాకోబ్



**గరిడేపల్లి-నవభూమి** :సిఐటియుపంచాయతీ కార్మికులకి గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికుల వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకైన ప్రకటన చేయటం తో కార్మికుల కుటుంబాల్లో ఆనందాలు జరుపుకున్నారని సిఐటియు జిల్లా నాయకులు అన్నారు జనవరి ఒకటో తారీకు నుండి ప్రతినెలా కార్మికుల వేతనాలు చెల్లిస్తానని హామీ ఇచ్చి ఆ హామీ ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని యాకూబ్ అన్నారు గత మూడు నెలలుగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు లోనైనా కార్మికుల వేతనాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఇప్పటికైనా సమస్య పరిష్కారం చేయాలని అన్నారు ఎస్టీవోలులో నిలిచిపోయిన కార్మికుల వేతనాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు పంచాయతీ కార్మికులు ఏదైనా ప్రమాదంలో చనిపోతే వారికి ఎక్స్గ్రేషియా 10 లక్షలు ఇవ్వాలని కుటుంబాలు ఒకరికి అర్హులైతే ఉద్యోగం ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు 51 జీవోలు రద్దుచేసి కార్మికులను అందర్నీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిట్ట సైదులు మరియమ్మ బి వెంకటరెడ్డి పి దామోదర్ రాజు మరియమ్మ చారి సిద్దయ్య కత్తి పరశురాం వెంకటరత్నం శ్రీను ముత్తయ్య ఇస్సాకు గంగరాజు హరికృష్ణ నర్సిరెడ్డి వెంకన్న నల్లాల సైదులు సీతమ్మ మల్లయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు మారిన ఊసరవెల్లిలు సిగ్గుపడాలి

**మోత్కూర్ నవభూమి:** :పదవుల కోసం పార్టీలు మారిన బ్యాచ్ నీతి ముచ్చట్లు చెబుతుంటే ఊసరవెల్లులు సిగ్గుపడుతున్నాయని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్ అన్నారు. శుక్రవారం మోత్కూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

## నారీ.. సాంస్కృతిక భేరి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో డప్పుల మోత మోగించిన సతీష్ డప్పు కళా బృందం







**గరిడేపల్లి-నవభూమి** :పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా పెన్షనర్ల ఫోరం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన సతీష్ మహిళా డప్పు బృందం డప్పుల దరువుల విన్యాసాలతో కార్యకమాన్ని ఊర్రుతలు ఊగించారు. డప్పు కళా బృందం సభ్యులను ఫోరం అధ్యక్షురాలు ఉమాదేవి, తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ నేరెళ్ల శారదా, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డా,,%+ఎ% వెన్నెల గద్దర్ పలువురు అభినందించారు.ఇట్టి అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా,, మామిడి హరికృష్ణ కీ బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. బృందం సభ్యులు అమరవరపు సతీష్, కల్పనా, స్వరూప, నాగమణి, సుజాత, సంధ్య, అనురాధ, వీరమ్మ, ధనమ్మ,వీరబాబు, శోభన్,సంధ్య, రమణ, వెంకటమ్మ, గంగ, చంద్రకళ, సంజయ్, జంపన్న, తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన...

**కోదాడ మార్చి 8 (నవభూమి ప్రతినిధి)** :మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కు అధికారులు,ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ, ఎంపీడీవో రామచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇండ్ల స్థలాల వద్దకు వెళ్లి సుమారు 10 ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుల పోశారు. ప్రభుత్వం గుడిబండ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం అభినందనీయమని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ తాసిల్దార్ వాద్ అలీ, ఏఈ మూర్తి,ఎంపీఓ పాండురంగన్న, పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంట శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇర్ల నరసింహారెడ్డి, నాగిరెడ్డి, కుక్కడపు నాగరాజు, సైదులు,పులి రాజారావు, శీను, ప్రసాదు, ఇన్చార్జి కార్యదర్శి రమాదేవి ,ప్రసాద్ రెడ్డి, ఎస్కే హసన్ అలీ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా స్వామివారికి క్షీరాభిషేకం

### క్షీరాభిషేక ఊరేగింపులో పాల్గొన్న ఆలయ చైర్మన్ దంపతులు







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 07** :భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముక్కల గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ 22 వవార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి వారి క్షీరాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 కలశాలతో పేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు . సాయంత్రం వేళ తిరు వీధి ఉత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోట మల్లారెడ్డి పుష్పలత, జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, కోట భూపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు పాక నరసింహ అధ్యక్షులు కోట అంజిరెడ్డి గౌరవ సలహాదారులు గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు, నూకల లింగస్వామి, సభ్యులు మట్టిపల్లి ఐలయ్య యాదవ్, మల్కోజు వేణుగోపాల చారి, మంచాల నవీన్ ,నెల కంటి లింగస్వామి యాదవ్, చుక్క దిలీప్, కోటసత్తిరెడ్డి, కోట చంద్రారెడ్డి, కటుకూరి వెంకటేష్ ,బోయిపల్లి పురుషోత్తం రెడ్డి ,కోట లత, చుక్క మంజుల, కర్నాటి భార్గవి ,పట్నం పారిజాత, తదితరులు ఉన్నారు.

## మాజీ హెూంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డికి ఘనంగా నివాళులు

### మాధవ రెడ్డికి నివాళులర్పిస్తున్న మండల బిఆర్ఎస్ నాయకులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 07** :భూదాన్ పోచంపల్లి మండలంలో శుక్రవారం ఎలిమినేటి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ముత్యాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ హెూంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 25 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ అభివృద్ధికి ముఖ్య కారకుడు స్వర్గీయ మాధవరెడ్డి అని ఆయన అన్నారు. న్యూ భువనగిరి నియోజకవర్గం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేస్తున్న వ్యక్తి మాధవరెడ్డిని కొనియాడారు. పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమురెల్లి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగ స్వామి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పగిళ్ల సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచులు బత్తుల శ్రీశైలం గౌడ్, అఖిల రామ్ రెడ్డి,పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి గునీగంటి మల్లేష్ గౌడ్ , మండల మహిళా నాయకురాలు కర్నాటి అంజమ్మ, పట్టణ నాయకులు సీత శ్రవణ్, మంగళపల్లి శ్రీహరి మనుకుంట్ల నరసింహ, బోడ దయానంద్, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయిలో జరిగే మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## మున్సిపల్ కమిషనర్ యూసుఫ్





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 7:-** సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో జరిగిన మెప్మా రిసోర్స్ పర్సన్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు. మహిళా సాధికారత పథకాలు ప్రకటించనున్నారని ఆయన తెలిపారు. పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళా నేతలు, ఆర్పిలందరు తరలి రావాలని మిర్యాలగూడ ఎన్ఎస్పీ రాజీవ్ స్టేడియం మైదానం నుండి రెండు బస్సులు బయలు దేరుతాయని ఆయన తెలిపారు. సమావేశంలో మెప్మా టీఎంసి పి.బక్కయ్య పాల్గొన్నారు.

# డిమాండ్లు పరిష్కరించాలని బ్యాంకు ఉద్యోగుల ధర్నా




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 7:-** తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ యుఎఫ్బియు పిలుపు మేరకు ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు శుక్రవారం స్థానిక రాజీవ్ చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఐదు రోజుల బ్యాంకు పనుల నిర్వహణ, అన్ని కెడర్లలో ప్రతి సంవత్సరం ఉద్యోగ నియామకాలు జరపాలని, ఔట్ సోర్సింగ్ విధానాన్ని తీసి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీవన్ కుమార్, పెరుమాల్ల సైదులు, కె. రాంబాబు, ప్రసాద్, సందీప్, ఎం.కృష్ణారెడ్డి, బాలునాయక్, నరేష్ పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలకు మెరుగైన తాగు నీరందించాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 7:-** వేసవిలో ప్రజలకు మెరుగైన తాగు నీటి సరఫరా చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో జరిగిన అధికారులు సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దదేవులపల్లి ఫిల్టర్ బెడ్ ఏమైనా మరమ్మతులు వెంటనే చేసుకోవాలని నడి వేసవిలో రిపేర్లు వద్దని ఆయన అన్నారు. పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన.కోరారు. పారిశుధ్యం దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలు లేని చోట వేయాలని కోరారు. ఆస్తి పన్ను, నల్లా పన్నులు వసూలు ముమ్మరం చేయాలని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. పెద్ద బకాయిదరులు, ఎగవేత దారులపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న పాల్గొన్నారు.



# మహిళా హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత కావాలి

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి



**మిర్యాలగూడ నవభూమి మార్చి 7:-** మహిళలు అన్ని రంగాలలో ప్రతిభ కనబరుస్తూ, సమాజంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఉద్యోగాలు, వ్యాపారం, సాంకేతికత, కళలు, క్రీడలు, రాజకీయాల వంటి అనేక రంగాలలో మహిళలు గొప్ప విజయాలను సాధించారు, సాధిస్తూనే ఉన్నారు, కాని వారి హక్కుల విషయానికి వచ్చేసరికి వారికి చెందవలిసిన హక్కులు సరిగ్గా అందడం లేదు, కనుక మహిళా హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత కావాలని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి పిలుపునిచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఎన్సిసి, విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ఈ రోజు మహిళల సాధనల్ని, వారి బలాన్ని, అభిమానాన్ని, సాహసాన్ని, వారి జీవన వృద్ధిని గుర్తించే ఒక విశేష రోజని కొనియాడారు.మహిళలకు సమానత్వం, శిక్షణ, హక్కులు, సంక్షేమం, సౌకర్యాలు సమకూర్చడం సమాజ కార్యాచరణగా ఉండాలని, సామాజిక మార్పు కోసం పోరాటం చేసిన గొప్ప మహిళలను గౌరవించడం, వారి శక్తిని, ఉనికిని గుర్తించడం మన బాధ్యత అని పేర్కొన్నారు. మహిళల స్వప్నాలను, సంకల్పాలను గౌరవించి ప్రోత్సహించడం మన%శీ%దరి బాధ్యత కావాలన్నారు.మహిళా సాధికారికతని ప్రోత్సహించడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలకు గౌరవం ఇవ్వడం, వారి హక్కుల సాధనకు అవకాశాలను కల్పించడం అనే అంశాలపై నేటి సమాజంలో మరింత చర్చ జరగాల్సి ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు చేసిన కృషిని, వారి త్యాగాలను కొనియాడారు.ఆనంతరం కళాశాలలోని మహిళలందరినీ సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫొటో చూస్తే చాలు... ఇట్టే చిత్ర రూపమిస్తారు.. చిత్రకార దంపతులు





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 7:-** నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఆయిల్ పెయింట్ చిత్రాలను చేతితో చేసి వారికి శుక్రవారం అందజేసిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన చిత్రకారులు పద్మావతి, రమేష్ లు. పద్మావతి మిర్యాలగూడ పట్టణంలోని మైనారిటీ ఆశ్రమ పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ గా పని చేస్తున్నారు. ఆమె భర్త రమేష్ సూర్యాపేట జిల్లా మెల్లచెరువు మండలంలో డ్రాయింగ్ టీచర్ గా పని చేస్తున్నారు. వృత్తి రీత్యా చిత్రకారులైన వారు ప్రముఖుల ఫోటోలు చూస్తే చాలు ఇట్టే గీసేస్తారు. వారిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ అభినందించారు. విద్యార్థులకు ఇలాంటి కళలో రాణించేలా కృషి చేయాలని వారు కోరారు.

# త్రిఫ్ట్ ఫండ్ పథకం క్షేత్ర పరిశీలన

## మొగ్గాలను ఎంక్వయిరీ చేస్తున్న చేనేత అధికారులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 07 :** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం గత రెండు రోజులుగా నేతన్న పొదుపు పథకం (త్రిఫ్ట్) క్షేత్రస్థాయి పరిశీలన రెండో రోజు కొనసాగింది. అధికారులు ఉదయం నుండి ఇంటింటికి వెళ్లి దరఖాస్తు చేసుకున్న చేనేత కార్మికుల గృహాలకు వెళ్లి మగ్గాలను పరిశీలించారు. రెండో శనివారం,ఆదివారం సెలవు దినాలు కావడంతోఅధికారులు తిరిగి సోమవారం క్షేత్రస్థాయి పరిశీల చేస్తారని తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి :పోగుల కవిత



**ఆలేర్-నవభూమి:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని శ్రీ రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ సీఈవో కవిత అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా శ్రీ రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సీఈవో పోగుల కవిత మాట్లాడుతూ.. మానవ సృష్టికి జీవం పోసేది స్త్రీ అని అన్నారు. ఇల్లాలు చదువుకుంటే కుటుంబం బాగుపడుతుంది.. మహిళలు చదువుకుంటే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మహిళలను చైతన్య పరచడం కోసమే శ్రీ రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా వివిధ గ్రామాల నుంచి వచ్చి క్రీడా పోటీలో పాల్గొనడం హర్షనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ దేవర సుజాత, ఆలేరు ఏరియా బోర్డ్ డైరెక్టర్ గడ్డం విజయ, ఆలేరు బ్రాంచ్ మేనేజర్ కొల్లూరి సుజాత, ఆలేరు ఏరియా సూపర్‌వైజర్ చింతకింది ఉషశ్రీ, ఆలేరు ఏరియా బ్రాంచ్ స్టాఫ్ కాశిరోజు మాధవి, దూడల లావణ్య, మిట్టపల్లి సంతోష, చెక్కిల యమునా, మంగళపల్లి స్వాతి, బేతి సుకన్య, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రజలకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి: కొలుపుల హరినాథ్

**ఆలేరు-నవభూమి :** ఆలేరు ప్రజలకు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు కొలుపుల హరినాథ్ వేడుకున్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారి పర్వదినం సందర్భంగా పూజ అనంతరం శుక్రవారం అన్న వితరణలో భాగంగా ఆయన మాట్లాడారు.విజయవాడ కనకదుర్గ దేవికి ఎంతైతే శక్తి ఉందో, ఆలేరు కనకదుర్గ అమ్మవారి కూడా అదే శక్తి ఉందని కొలుపుల హరినాథ్ తెలిపారు. ప్రతి శుక్రవారం భక్తులకు అన్నవితరణ చేయడం జరుగుతుందని చెప్పారు. ఆలయ కమిటీ సభ్యునిగా భక్తులకు అనేక సౌకర్యాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఆలయ అభ్యున్నతి కోసం ఆలేరు ప్రజలందరూ తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బేటి రాములు, మొరిగాడి వెంకటేష్, సముద్రాల కుమార్, సముద్రాల సత్యనారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.